క్లుప్తంగా

గర్భిణులకు సీమంతాలు

ఎచ్చెర్ల క్యాంపస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నకొంగరాం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మహిళల ప్రాధాన్యత, సమాజంలో వారి పాత్రను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.యశోధ వివరించారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం


రోడ్డును ప్రారంభిస్తున్న చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.60 లక్షలతో నిర్మించిన రోడ్డును ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రగతికి ఆర్థిక సంఘం నిధులు ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, కాంట్రాక్టర్ సత్తారు గోపి, నాయకులు సీపాన వెంకటరావు, మొదలవలస సతీష్, పైడి వాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్.ఎం.పురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వావిలపల్లి అప్పలనాయుడు తల్లి అన్నపూర్ణ ఇటీవల మరణించారు. దీంతో వారి కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. అన్నపూర్ణ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సభ్యులు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, నాయకులు ఉన్నారు.

ముగిసిన నేతాలమ్మ యాత్ర


బాణసంచా వెలుగులు


జి.సిగడాం: వాండ్రంకి గ్రామంలో నాలుగు రోజులు జరిగిన నేతాలమ్మ తల్లి 25వ యాత్ర మహోత్సవాలు బుధవారం రాత్రితో ముగిశాయి. చివరి రోజున అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భారీ బాణసంచా కాల్చారు.

తోటి ఉద్యోగికి ఆర్థిక సహాయం


నరేంద్రకు సాయాన్ని అందజేస్తున్న తోటి ఉద్యోగులు

రణస్థలం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ సచివాలయ ఉద్యోగికి తోటి ఉద్యోగులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. కోటపాలెం గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.నరేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వైద్యానికి అధికంగా ఖర్చువుతున్న విషయం తెలుసుకున్న ఉద్యోగులంతా కలిసి పంచాయతీ కార్యదర్శి బి.లక్ష్మణ అధ్వర్యంలో రూ. 60 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని నరేంద్ర స్వగ్రామం ఆమదాలవలస మండలం నిమ్మతోర్లాడ గ్రామానికి వెళ్లి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మండల గ్రామ సచివాలయ కమిటీ ప్రెసిడెంట్ లంక గణపతి, జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్, ట్రెజరర్ శంకరరావు, ఉద్యోగులు శ్రీను, రామారావు, ఉదయభాను ఉన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం


ఉత్తమ సేవకులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించిన గూడెం గ్రామానికి చెందిన ఆరోగ్య కార్యకర్త పి.అన్నపూర్ణ, ఎంఎల్‌హెచ్‌పీ టి.జగదీశ్వరి, ఆశ కార్యకర్త పిట్ట పద్మావతి, పి.ఇందుమతిలకు ఆప్తాలిక్ అధికారి.. రోటరీ సహాయ గవర్నర్ ఎం.ఆర్.కె.దాస్ బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు అన్నెపు సత్యన్నారాయణ, బరాటం శ్రీనివాస్, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్‌కు..

శ్రీకాకుళం కల్చరల్: జేసీఐ శ్రీకాకుళం గ్రీన్ సిటీ అధ్వర్యంలో సెల్యూట్ ద సైలెంట్ వర్కర్లో భాగంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్‌మెన్ వి.వి.సత్యనారాయణను బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మణిశర్మ మాట్లాడుతూ.. నిజాయితీగా విధులు నిర్వర్తించే ఉద్యోగులకు జేసీఐ ఇండియా సంస్థ గుర్తిస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరరావు, సెక్రటరీ రాజేశ్వరి పాల్గొన్నారు.

మహిళలే మహరాణులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలే మహరాణులుగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని గుర్తు చేశారు.


జి.సిగడాం: మాట్లాడుతున్న గంగేశ్వరి


రణస్థలం: మహిళా దినోత్సవంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

మహిళలకే అగ్రతాంబులం

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అగ్రతాంబులం ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ సంక్షేమ పథకాలన్నీ మహిళల అకౌంటుల్లో వేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు గురాన మానస, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, నాయకులు మహంతి చినరామినాయుడు, మింది శ్రీనివాసరెడ్డి, ఆబోతుల జగన్నాథం, చుక్క రమణారెడ్డి, గొర్లె సీతారాం ఉన్నారు.

నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

స్త్రీలు మహోన్నత శక్తిగా ఎదగడానికి అందరూ తోడ్పడాలని నైస్ ఫౌండేషన్ ప్రోగామ్ కో ఆర్డినేటర్ మేఘనాథ్ అన్నారు. కమ్మసిగడాం గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా నైస్ ఫౌండేషన్, డాక్టర్ రెడ్డీస్ సంయుక్తంగా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఫీల్డ్ కో ఆర్డినేటర్ మహేష్, అశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, నైస్ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి సాధ్యం..

జి.సిగడాం: మహిళాభ్యుదయంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఏపీటీఎఫ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మక్క గంగేశ్వరి అన్నారు. కొత్తపెంట, చంద్రయ్యపేట యూపీ పాఠశాలల్లో గ్రామస్తులు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.

కేజీబీవీలో..

జి.సిగడాంలోని స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం వివిధ రంగాల్లో పోటీలు పెట్టి విజేతలకు బహుమతులను ప్రత్యేక అధికారి ఉషారత్నకుమారి అందించారు

అన్ని రంగాల్లో రాణించాలి

లావేరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణ అధికారిణి డాక్టరు అనూరాధ అన్నారు. బెజ్జిపురం గ్రామంలోని వివేకానంద సదన్‌లో స్థానిక వైసీబీ ఆధ్వర్యంలో, పాతకుంకాం గ్రామంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన 46 మంది మహిళలను స్త్రీ శక్తి పురస్కారాలతో బెజ్జిపురంలో సన్మానించారు. బాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. కేవీకే సమన్వయకర్త సుధారాణి, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజరు కె.వరప్రసాద్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు జీవీబీడీ హరిప్రసాద్, యూత్‌క్లబ్ అధ్యక్షుడు ఎం. ప్రసాదరావు, సంక్షేమ సమితి చైర్మన్ యు.లక్ష్మి, జీసీడీవో ఎస్.నీరజ, డీసీసీబీ అదనపు బ్రాంచ్ మేనేజరు వై.నీరజ, వెటర్నరీ డాక్టరు జి.లావణ్య, నైస్ ఫౌండేషన్ పోగ్రాం కోఆర్డినేటర్ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని నిర్మిద్దాం

శ్రీకాకుళం అర్బన్: మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతోందని జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి కె.కల్యాణి అన్నారు. మారుతీ వాకర్స్ క్లబ్, శ్రీప్రగతి మహిళా మండలి, పీఎంకే యోగా సెంటర్ ఆధ్వర్యంలో నగరంలోని విశాఖ-బీ కాలనీలో ఉన్న షిర్డీసాయి మందిరంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. యోగా చేయడం ద్వారా మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. పలువురు మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ కూన మాధురీదేవి, మిసెస్ ఇండియా టాలెంటెడ్ టైటిల్ విన్నర్, శక్తి అధ్యక్షురాలు పైడి రజని, శ్రీప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు కోట సావిత్రమ్మ, ప్రముఖ నృత్యదర్శకురాలు నాగకన్యక తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం రూరల్: మండల మహిళా సమాఖ్య కార్యలయంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మూల కృష్ణవేణి, కోశాధికారి సరోజిని, కార్యదర్శి పార్వతి, ఉప కార్యదర్శి సూరమ్మ, ఏపీఎం సుజాత, ఏవో ఉషాకుమారి, రజిని, పద్మ తదితరులను ఘనంగా సన్మానించారు.

మహిళలదే కీలకపాత్ర

శ్రీకాకుళం రూరల్: నైరా వ్యవసాయ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో మహిళలకు గొప్ప గౌవరం ఉందన్నారు. కుటుంబం, సమాజంలో వారు ప్రధాన పాత్ర వహిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు ఎన్.సంధ్య, డాక్టర్ జి.ఎస్.ఎన్.రాయ్, మహిళా బోధన సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు సమానత్వం కావాలి

శ్రీకాకుళం కల్చరల్: పురుషులతో పాటుగా మహిళలను కూడా సమానంగా చూడాలని పోలీసు అధికారిణి ప్రవల్లిక అన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో సిక్కోలు ఫ్యూచర్ సింగర్స్, కేరీర్ ఫెయిర్, జేసీఐ శ్రీకాకుళం గ్రీన్‌సిటీ ఆధ్వర్యంలొ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్నింటా ముందున్నారన్నారు. పిల్లలందర్నీ సమానంగా పెంచాలన్నారు. ముందుగా డ్యాన్సుపోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. అలాగే వివిధ రంగాలలో నిష్ణాతులైన నృత్య దర్శకురాలు టి.నీరజసుబ్రహ్మణ్యం, వనిత, వరలక్ష్మి, రేవతి, మరో 13మంది మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో గ్రీన్‌సిటీ అధ్యక్షురాలు మణిశర్మ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి

శ్రీకాకుళం అర్బన్: నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ఎదగాలని నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం పలువురు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత లభిస్తోందని చెప్పారు. జిల్లా వాసుల సహకారంతో రాష్ట్రపతి చేతుల మీదుగా నారీశక్తి అవార్డు అందుకోగలిగానన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గౌరవాధ్యక్షులు జి.ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆకాశంలో సగం అన్నారు. అనంతరం నగరంలోని పారిశుధ్య విభాగంలో ఉత్తమంగా సేవలు అందిస్తున్న స్వీపర్లు సాంగల అలివేలు, అరుగుల లక్ష్మి, చల్లా కమలమ్మ, నీలాపు లక్ష్మీదుర్గా, కేశవ అప్పలకొండలను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. పలువురు మహిళా ప్రతినిధులను సైతం సన్మానించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, మాజీ గవర్నర్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డాక్టర్ గంజి ఎజ్రా, బి.వి.రవిశంకర్, ఎస్.సంజీవరావు, బి.దేవీప్రసాద్, మలిపెద్ది మల్లిబాబు, కూన వెంకటరమణమూర్తి, ఎస్.ఈశ్వరరావు, గురు ఆనందరావు, ఎస్.అప్పలనాయుడు, గజల్స్ వాసుదేవ్, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అడపా మోహనరావు, ఖజానా శాఖాధికారి భాగ్యలక్ష్మి, స్టార్ వాకర్స్ వనిత క్లబ్ అధ్యక్షురాలు ఎ.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.


లావేరు: బెజ్జిపురంలో మాట్లాడుతున్న జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ అనూరాధ


శ్రీకాకుళం అర్బన్: మహిళలను సన్మానిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం రూరల్: కృష్ణవేణి సన్మానిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం అర్బన్: మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

మహిళా పక్షపాతి సీఎం జగన్


మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
- పార్టీ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు రాజకీయాల్లో 50 శాతం అవకాశాలు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. కృష్ణదాస్ మాట్లాడుతూ.. మహిళలే మహరాణులు అన్నారు. మహిళలకు తగిన గుర్తింపునిచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. వైఎస్సార్‌సీపీని గెలిపించే శక్తి మహిళలకే ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ మాట్లాడుతూ.. సృష్టిలో మహిళలకు చాటివ్వరు రారన్నారు. సమాజంలో మహిళలకు గౌరవాన్ని పెంచిన వ్యక్తి సీఎం జగన్ ఒక్కరేనన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి మాట్లాడుతూ.. మహిళలకు ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళా కోటాలోనే తాను ఎమ్మెల్యేనయ్యానని చెప్పారు. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని గత ప్రభుత్వాలు కాలరాశాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు మాట్లాడుతూ.. ఉన్నత పదవుల్ని మహిళలకు అధికంగా అప్పగించి సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించేలా ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా టెక్కలికి చెందిన దివ్యాంగురాలు జయలక్ష్మి మహరాణా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన చేయూత డబ్బులతో స్వయంశక్తితో తయారుచేసిన వస్తువులకు ప్రత్యేక యాప్ తయారు చేసినందుకుగాను ఆమెను, స్వాతంత్ర్య సమరయోధురాలు అప్పలనర్సమ్మ, డాక్టరేట్ తీసుకున్న ధర్మాన లక్ష్మిలను సత్కరించారు.


జయలక్ష్మి మహరాణాను సత్కరిస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బి.పద్మావతి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, నాయకులు పంగ కృష్ణవేణి, చీపురు రాణి, రాజాపు హైమావతి, త్రిపురాన వెంకటరత్నం, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మైలపల్లి మహలక్ష్మి, ఆశాలత, టి.కామేశ్వరి, గుంట జ్యోతి పాల్గొన్నారు.

మహిళా స్టడీ సర్కిల్ ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని సత్యసాయి పెద్దమందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా స్టడీ సర్కిల్‌ను బుధవారం ప్రారంభించారు. మందిరం కన్వీనర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు, తపోవనం శ్రీసత్యసాయి అవతార వైభవంపై క్విజ్ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో జిల్లా సత్యసాయి స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి వూణ్ణ లక్ష్మణమూర్తి, జిల్లా మహిళా సేవాదళ్ ఇన్‌చార్జి అమ్మాయమ్మ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన అవనాపు విక్రమ్

ఏపీ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాంను శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాలకు వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన అవనాపు విక్రమ్ బుధవారం ఆమదాలవలసలో కలిశారు. స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. తనకు బాధ్యతలను అప్పగించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా విక్రమ్‌ను స్పీకర్ అభినందించారు. శ్రీకాకుళం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెంటాడ స్వరూప్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– ఆమదాలవలస



వలంటీర్లకు చీరలు పంపిణీ


వలంటీర్లకు చీరలు అందజేస్తున్న దృశ్యం


గార: సచివాలయాల పరిధిలోని మహిళా వలంటీర్లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం చీరలను పంపిణీ చేశారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. సర్పంచ్‌లు వీటిని అందజేశారు. కొర్ని, కొర్లాం సచివాలయ పరిధిలో సర్పంచ్‌లు పీస గోవిందరాజులు, వారాధి రవికుమార్‌లు పంపిణీ చేయగా, శాలిహుండంలో సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు జల్లు గౌరిపతినాయుడు, చింతల గడ్డియ్యలు అందజేశారు.

ఉపాధ్యాయినులకు సన్మానం


సన్మానం అందుకున్న ఉపాధ్యాయినులు

జి.సిగడాం: అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జి.సిగడాం మండలానికి చెందిన 15 మంది ఉపాధ్యాయినులను సత్కరించారు. అలాగే స్థానిక ఐకేపీ భవనంలో జరిగిన కార్యక్రమంలో పలువురు సీసీలకు సన్మానం చేశారు.

ఆనందంగా హోలీ పండుగ


రెల్లివీధిలో ఉత్సాహంగా రంగులు జల్లుకుంటున్న యువకులు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలో హోలీ పండగను ఆనందోత్సాహాల మధ్య బుధవారం జరుపుకున్నారు. పలు వీధుల్లో యువతీ, యువకులు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. కలెక్టర్ బంగ్లా, పాతశ్రీకాకుళం, ఏడురోడ్ల కూడలి, గుడివీధి, పాలకొండ రోడ్డు, హయాతినగరం, రెల్లివీధి తదితర ప్రాంతాలలో ఉదయం నుంచి హుషారుగా యువకులు ద్విచక్ర వాహనంపై తిరుగుతూ రంగులు పోసుకున్నారు.

బహుమతుల ప్రదానం

శ్రీకాకుళం అర్బన్: మహిళలు పురుషులతో సమానంగా రాణించి ఉన్నతంగా ఎదగాలని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు గొండు శంకర్ ఆకాంక్షించారు. ఫిబ్రవరి 21న నిర్వహించిన వంటలు, ఫ్యాషన్‌షోలో విజేతలైన మహిళలకు పట్టణంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. గొండు స్వాతి, మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు

- పట్టభద్రులకు ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ విజ్ఞప్తి
- పలు గ్రామాల్లో ప్రచారం


జి.సిగడాం: వాండ్రంగిలో పట్టభద్రులకు బ్యాలెట్ నమూనా పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. వాండ్రంగి, మధుపాం, నల్లిపేట, చీడిపేట గ్రామాల్లో బుధవారం పర్యటించి పట్టభద్రుల ఓటర్లను స్వయంగా కలిశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రాజధాని కావాలంటే పట్టుభద్రులంతా సుధాకర్‌కు అండగా నిలవాలన్నారు. బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేశారు. అలాగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న నర్తు రామారావు విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పార్టీ సీనియర్ నాయకుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీ, మీసాల సాద్వీమణి, సర్పంచులు సాకేటి నాగరాజు, చిత్తిరి మోహన్, బత్తుల వెంకటకృష్ణారావు, నాయకులు మీసాల రాంబాబు, నల్లి తవిటినాయుడు, ఇ.గోవిందరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రణస్థలం: సీతంరాజు సుధాకర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. కోష్ట పంచాయతీలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచార పత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మహంతి చినరామినాయుడు, షిషిని లక్ష్మణరావు, ఆకుల నారాయణరావు, కరిమజ్జి రమణ, తవిటినాయుడు ఉన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: సుధాకర్‌కు మద్దతుగా ఎస్ఎం పురం, అల్లినగరం, అరిణాంఅక్కివలస గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సనపల నారాయణరావు, మాడుగుల మురళీధర్‌బాబా, అంబటి శ్రీనివాసరావు, రమణబాబు, కింతలి ఈశ్వరరాం

విజయాలను పండుగలా జరుపుకోవాలి


ఎస్పీ జి.ఆర్.రాధికను సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

- ఎస్పీ జి.ఆర్.రాధిక
- జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

శ్రీకాకుళం క్రైమ్: సంవత్సరంలో ఉన్న 365 రోజులూ మన మహిళలవే కావాలి.. మనమంతా ఐక్యత కొనసాగించి మహిళా సాధికారిత సాధించే రోజు రావాలి.. అది ఓ పండుగలా జరుపుకోవడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక రోజై ఉండాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని బృందావనం కల్యాణ మండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎస్పీ రాధిక ముఖ్యఅతిథిగా, జిల్లా జడ్జి సతీమణి సహబాణ అజ్మీ, జిల్లా కలెక్టర్ సతీమణి శ్యాల్లి లాతకర్, డాక్టర్ హర్షవల్లి విశిష్ట అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మనకంటూ ఒకరోజు, ఒక వేదిక అనేది ఉంటే ఆరోజు మన సమస్యలు, సాధించే విజయాలు గురించి మగవారికి దీటుగా మనం ఎలా విజయవంతం అవ్వాలనేది తప్పక చర్చించుకునేదిగా ఉండాలనే కోరిక ఈ రోజు తీరిందన్నారు. డిజిట్-ఆల్ (డిజిటల్ టెక్నాలజీ ఫర్ ఆల్) అనేది పురుషులతో సమానంగా స్త్రీలకు ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఒకటో, రెండో పట్టణ, దిశ, ట్రాఫిక్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు ఎస్పీని దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఎస్పీ రాధిక ఒకటో పట్టణ ఎస్ఐ ఎం.ప్రవల్లిక, రెండో పట్టణ ఎస్సై కె.లక్ష్మిలను వృత్తిలో విజయాలు సాధించినందుకు సన్మానించారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఎస్ఎం పురం క్యాంపస్‌లో బుధవారం సాయంత్రం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సాధికారితకు విద్య తొలిమెట్టుగా చెప్పారు. విద్యను నిర్లక్ష్యం చేయవద్దని, ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ వ్యక్తికీ జీవితంతో సమస్యలు వస్తాయన్నారు. అయితే సమస్యకు ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు తీసుకోవటం పరిష్కారం కాదని చెప్పారు. ప్రతి మహిళా మొబైల్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, సమస్య ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు పాల్గొన్నారు.